నిబంధన

పాఠము-33

బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

నీ వాక్యమే సత్యము. యోహాను 17:17

బైబిలులోని అత్యున్నతమైన సత్యాలు

పాఠము – 33

నిబంధన

ముఖ్య గమనిక: ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.

నేడు మనము పరిశుద్ధవాక్యములలో – దేవుని నిబంధనలను గూర్చి ధ్యానించబోతున్నాం.

దేవుడే ఈ నిబంధనలు చేసి స్థిరపరచువాడైయున్నాడు.

అయితే ఈ నిబంధనలు అంటే ఏమిటి?

నిబంధన అనగా ముద్రింపబడిన ప్రమాణం లేదా ఒడంబడిక. ఈ నిబంధనలు దేని నిమిత్తం అయితే చేయబడినవో ఆ కాలం వరకు (అవి నెరవేరేంతవరకు) నిబంధనలో మార్పులు గానీ రద్దుపరచడం గానీ జరగని,ఖచ్చితంగా నెరవేరువంటిది.

ఈ "ఒడంబడిక" లేదా "నిబంధనలు" గూర్చి నిత్యజీవితంలో మనం చాలా ఉదాహరణలు చూస్తుంటాం. అందులో ముఖ్యంగా స్త్రీ – పురుషులకు వారు చనిపోవునంతవరకు వారి విశ్వాస,నమ్మకాల మీద ఆధారపడి వుండే వివాహబంధమనే ఒడంబడిక ఒకటి.

జల ప్రళయం తర్వాత దేవుడు నోవహుతో చేసిన నిబంధనయే మొట్టమొదటిది.

ఆదికాండం 9:9-11

"ఇదిగో నేను మీతోను మీ తదనంతరము మీ సంతానముతోను మీతోకూడనున్న ప్రతి జీవితోను, పక్షులేమి పశువులేమి మీతోకూడ సమస్తమైన భూజంతువులేమి ఓడలోనుండి బయటికి వచ్చిన సమస్త భూజంతువులతోను నా నిబంధన స్థిరపరచుచున్నాను. నేను మీతో నా నిబంధన స్థిరపరచుదును సమస్త శరీరులు ప్రవాహ జలములవలన ఇకను లయపరచబడరు భూమిని నాశనము చేయుటకు ఇకను జలప్రవాహము కలుగదని పలికెను."

అవును! దేవుడు నోవహుతో చేసిన ప్రమాణం ఏమిటంటే ..... **"ఇక ఎప్పటికి జలప్రళయం రాదు"!**

ఇప్పుడు మీకు అర్థమవుతుందా దేవుడే ఈ నిబంధన చేశాడని?

అయితే ఈ రోజుల్లో అనేక ప్రాంతాలలో ప్రతి సంవత్సరం జల ప్రళయాలు (వరదలు) రావటం లేదా?

అనేకులు ప్రాణాలు కోల్పోవడం లేదా?

3

ఇచ్చట దేవుడు నోవహుతో **"ఇక జలప్రళయాలు రావు."!!**

అని ప్రమాణం చేయలేదా?

అయితే ఏమైంది?

ఇప్పుడు దేవుని వాక్యంలో మరికొంత లోతుగా పరిశీలిద్దాం.

వాక్యం-11 - "…….సమస్త శరీరులు ప్రవాహజలముల వలన ఇకను లయపరచబడరు."

NIV బైబిల్ నందు మనం చదినట్లయితే - **"ఇక మీదట జలప్రళయం వలన మళ్ళీ అందరికీ ప్రాణనష్టం జరుగబోదు…"**

అవును! ఇదిగో! దేవుని ప్రమాణం ఏమనగా "నరులందరిని నాశనం చేయటానికి" నోవహు దినములలో వచ్చినటువంటి అలాంటి మహాజలప్రళయం మరల అనుమతించబడదు అని.

వివిధ ప్రదేశాల్లో ఏర్పడే "చిన్న చిన్న" వరదలు(ప్రళయాలు) గురించి ఆయన ఎప్పుడూ మాట్లాడలేదు.

ఎప్పుడు మరికొంచెం ఎక్కువగా మన గొప్ప "అదృశ్యుడైన దేవుని" గూర్చి తెలుసుకుందాం.

మన పరలోకపు తండ్రి ప్రకటన గ్రంథంలో ఈ యొక్క అధ్యాయంలో….

ప్రకటన 4:3 - "…..మరకతమువలె ప్రకాశించు ఇంద్రధనుస్సు సింహాసనమును ఆవరించియుండెను."

అవును! ఆ "సింహాసనం" మన "పరలోకపు తండ్రిని" సూచిస్తుంది. మనం ముందుగానే వీటిని గూర్చి అనగా "నాలుగు జీవులను" గూర్చియు మరియు "24 పెద్దలను గూర్చియు"ఈ యొక్క అధ్యాయంలో సూచన భాషలోని అర్థములను చూశాం.

….ఇప్పుడు మన దృష్టి సింహాసనం చుట్టూ వున్న ధనుస్సు వైపుకు మరల్చుదాం.

…..ఇంద్రధనుస్సు సింహాసనమును ఆవరించియుండెను.

దీనికి అర్థమేమిటి????

ఇది దేవుని గూర్చి ఏదో సూచనగా చెప్పబడింది.

ఈ "ఇంద్రధనుస్సు" దేనికి చిహ్నముగా వున్నది.

దీనిని మనం పరిశుద్ధగ్రంథంలో చదువుదాం.

ఆదికాండం9:12,13

"మరియు దేవుడు నాకును మీకును మీతోకూడనున్న సమస్త జీవరాసులకును మధ్య నేను తరతరములకు ఏర్పరచుచున్న నిబంధనకు గురుతు ఇదే. మేఘములో నా ధనుస్సును ఉంచితిని అది నాకును భూమికిని మధ్య నిబంధనకు గురుతుగా నుండును."

అవును! ఆ ఇంద్రధనుస్సు లేదా ఆ "ధనుస్సు" దేవుడు నోవహుతో చేసిన నిబంధనకు గుర్తు.

కానీ ఇచ్చట ప్రకటనలో ఈ ధనుస్సు దేవుడు నోవహుతో చేసిన నిబంధనకు గుర్తు కాదు గానీ ఇచ్చట మాత్రం ఒక నిబంధనకు సాధారణమైన గుర్తుగా వున్నది.

నిజమే ఈ "సింహాసనం చుట్టూ" ఉన్న ధనస్సు మన పరలోకపుతండ్రి సర్వశక్తిమంతుడు ఆయనే నిబంధనలు చేయువాడని మరియు స్థిరపరచువాడని తెలియజేస్తుంది.

అవును!ఆ నిబంధనలు నోవహుకు మాత్రమే కాదు,అవి మనకి కూడా చాలా ముఖ్యమైనదిగా మనం చూడబోతున్నాం.ఇది సమస్త మానవుల కొరకైన ఆశీర్వాదాల యొక్క ఆ ఆదారాలు మరియు హామీలైయున్నవి.

చూపుకు గోమేదికముగా వున్నరాయి అనగానేమి?

ప్రస్తుతం **emraled** అనగా ఆకుపచ్చ రంగు లో వుండే రాయి.

ఇంద్రధనస్సు ఏడు రంగులతో కూడినది.

(Violet / Indigo /
Blue / Green /
Yellow /
Orange /
Red)

కావున 7 రంగులు గలిగిన ఇంద్రధనుస్సు ఆకుపచ్చ రంగులో ఎలా కనబడుతుంది?

సులభం!!!!!!

ఆ ధనుస్సును ఆకుపచ్చ గాజు పలక ద్వారా చూస్తే,ఆ ఇంద్రధనుస్సు ఆకు పచ్చ రంగు యొక్క “7 వర్ణాలును” కలిగియున్నట్లు కనిపిస్తుంది.

అవును! ఈ యొక్క ఆలోచనే బయలుపరచువాని ఉద్దేశమై యున్నది.
కానీ జ్ఞాపకం చేసుకుందాం.

ఇవన్నీ సూచనలు.

కావును దీనికి అర్థం ఏమిటి???????

పచ్చదనం అనేది జీవాన్ని సూచించే రంగు.

ఒకసారి మనచుట్టూ వున్న ప్రకృతిని గమనించండి.

చెట్టు మరియు మొక్కలు కూడా
ఆకుపచ్చ రంగులో వున్నాయి.

కావున "సింహాసనం చుట్టూ మరకతంని పోలి వున్న" ఈ ఇంద్రధనుస్సు దేవుని నిబంధనలు అనేవి మనకు జీవాన్ని ఇవ్వటానికి అలంకరింపబడినవి. అనే సత్యాన్ని తెలియజేస్తున్నాయి.

దేవుడు చేసిన అనేక నిబంధనలలో పరిశుద్ధగ్రంథం నందు పొందుపరచబడినటువంటి మూడు ముఖ్యమైన వాటిని ఈ రోజు మనం ధ్యానించబోతున్నాం.

అవి ఈ క్రింది విధంగా వున్నవి.

నిబంధన # 1

మొదటిది మనం ఈ క్రింది అధ్యాయంలో చదువుకుందాం.

ఆదికాండం 22:15-18

"యెహోవా దూత రెండవ మారు పరలోకమునుండి అబ్రాహామును పిలిచి యిట్లనెను ....నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా...మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానమువలన ఆశీర్వదించబడును నాతోడని ప్రమాణము చేసియున్నానని యెహోవా సెలవిచ్చెనెను."



అవును! అబ్రాహాము దేవుని ఆజ్ఞకు లోబడి తన ఒక్కగానొక్క కుమారుడైన ఇస్సాకును బలిగా సమర్పించడానికి మోరీయా పర్వతమునకు తీసుకొని వచ్చినప్పుడు దేవుడే అబ్రాహాముతో చేసిన నిబంధన. దీనినే గొప్ప ప్రమాణ ఒడంబడికగా "అబ్రాహాముపు నిబంధన" అంటారు.

నిబంధన # 2

రెండవది ఈ క్రింది వాక్యంలో చదువుకుందాం.

నిర్గమకాండం 19:3 -8

"...కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచినయెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు సమస్తభూమియు నాదేగదా. మీరు నాకు యాజక రూపకమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనము గాను ఉందురని చెప్పుము నీవు ఇశ్రాయేలీయులతో పలుకవలసిన మాటలు ఇవే అని చెప్పగా మోషే వచ్చి ప్రజల పెద్దలను పిలిపించి యెహోవా తన కాజ్ఞాపించిన ఆ మాటలన్నియు వారియెదుట తెలియపరచెను. అందుకు ప్రజలందరు యెహోవా చెప్పినదంతయు చేసెదమని యేకముగా ఉత్తరమిచ్చిరి. అప్పుడు మోషే తిరిగి వెళ్లి ప్రజల మాటలను యెహోవాకు తెలియచేసెను."



అవును!దీనినే దేవుడు మధ్యవర్తియైన మోషే ద్వారా ఇశ్రాయేలీయులకు దేవుడు ఇచ్చిన 'ధర్మశాస్త్ర నిబంధన' అంటారు.!!!

దీనిని మనం ఈ క్రింది వాక్యంలో చదువుతాం.

కీర్తనలు147:19,20

"ఆయన తన వాక్యము యాకోబునకు తెలియజేసెను తన కట్టడలను తన న్యాయవిధులను ఇశ్రాయేలునకు తెలియజేసెను. ఏ జనమునకు ఆయన ఈలాగు చేసియుండలేదు ఆయన న్యాయవిధులు వారికి తెలియకయే యున్నవి. యెహోవాను స్తుతించుడి."

నిబంధన # 3

మూడవది ఈ క్రింది వాక్యంలో చదువుతాం.

8

హెబ్రీ 8:8-12
(యిర్మీయా 31:31-34 లో కూడా)

"అయితే ఆయన ఆక్షేపించి వారితో ఈలాగు చెప్పుచున్నాడు ప్రభువు ఇట్లనెను ఇదిగో ...అప్పటిలో ఇశ్రాయేలు ఇంటివారితోను యూదా ఇంటివారితోను నేను క్రొత్త నిబంధన చేయుదును అది నేను ఐగుప్తుదేశములోనుండివీరి పితరులను వెలుపలికి రప్పించుటకైవారిని చెయ్యి పట్టుకొనిన దినమునవారితో నేను చేసిన నిబంధనవంటిది కాదు...,వారి మనస్సులో నా ధర్మవిధులను ఉంచెదను వారి హృదయములమీద వాటిని వ్రాయుదును నేను వారికి దేవుడునై యుందును వారు నాకు ప్రజలై యుందురు... నేను వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొననని ప్రభువు సెలవిచ్చుచున్నాడు."

ఇది పాత ధర్మశాస్త్రనిబంధనకు మారుగా శారీరక నిబంధనయైన ఇశ్రాయేలీయులకు చేసిన నూతన నిబంధన అని అంటారు.

ఈ క్రొత్త నిబంధనకు గొప్ప మధ్యవర్తి ఇశ్రాయేలీయుల మెస్సీయ (మలాకీ 3:1) ఆయనే క్రీస్తు.

"ఎవరిలో అయితే అందరూ ఆనందిస్తారో ఆ నిబంధన దూత - ఈ క్రీస్తు."

ఈ మధ్యవర్తి మోషే కంటే గొప్పవాడు !!

ఈ మూడు నిబంధనలను తూచి క్రమంలో ఒక్కొక్కదానిని వేరువేరుగా ప్రస్తుతం ధ్యానించుకుందాం.

- ఈ నిబందనలలో రెండు ప్రస్తుతలోకానికి చెందినవి.
- మూడవది రాబోతున్న మూడవ ప్రపంచానికి చెందినది.

1. అబ్రాహాముపు నిబంధన

ఇది ప్రమాణ పూర్వకముగా చేసిన నిబంధన,దీనికి మధ్యవర్తి లేడు. రెండు రకాలైన అబ్రాహాము సంతానము వలన ప్రపంచంలోని అన్ని జాతులకు అశీర్వాదం వస్తుంది.

దీనిని మనం ఈ క్రింది వాక్యంలో చదువుతాం.

ఆదికాండం 22:17

"నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేసెదను నీ సంతతి వారు తమ శత్రువుల గవిని స్వాధీనపరచుకొందురు."

ఇప్పుడు ఈ అబ్రాహాముపు నిబంధన ప్రకారం – అబ్రాహామునకు రెండు రకాల సంతానము(పిల్లలు) కలుగుతారని అన్నది.అందరికీ ముఖ్యమైన విషయం.ఇది "అబ్రాహాముపు నిబంధన"

ఇప్పుడు ఈ అబ్రాహాము యొక్క ఈ రెండు సంతానములు ఎవరు ?

–ప్రస్తుతం చూద్దాం.

"…..ఆకాశ నక్షత్రాల వలె."



వీళ్ళు మొదటి "తరగతికి" చెందిన అబ్రాహాము సంతానం వాళ్ళు "ఆకాశ నక్షములతో" సూచించబడిన వారిని మనం చూస్తాం.

– వాళ్ళు ఎవరై వుంటారు.?

దీనికి సమాదానం మనం ఈ క్రింది వాక్యంలో చదువుతాం.

గలతీ 3:7/29

"కాబట్టి విశ్వాససంబంధులే అబ్రాహాము కుమారులని మీరు తెలిసికొనుడి."

"మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాముయొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు"

అవును! ఈ రెండు లేఖన వాక్యభాగాలు చెప్తున్నదేమనగా ఎవరైతే "విశ్వాసముతో" "క్రైస్తవులలో" వుంటారో వారే అబ్రాహాము సంతానము అని బోదిస్తున్నది.

అవును! వీళ్ళే యేసు క్రీస్తుయొక్క సంఘం !

– వీళ్ళు శారీరకమైన సంతానం కాదు "ఆత్మ సంబందమైన అబ్రాహాము సంతానం."

ఈ క్రింది వాక్యంలో ఈ తరగతికి చెందిన "సంతానం" లేదా "ఆకాశ నక్షత్రం" అను వారిని గూర్చి చదవగలం.

గలతీ 3:16

"అబ్రాహామునకును అతని సంతానము నకును వాగ్దానములు చేయబడెను ఆయన అనేకులను గూర్చి అన్నట్టు నీ సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టేనీ సంతానమునకును అనెను"

అవును!ఈ "సంతానం" (లేదా) 'ఆకాశంలోని నక్షత్రం' అను తరగతి వారందరూ "క్రీస్తుకు" సంబందించిన వారు.

దానికి శిరస్సు యేసు ప్రభువు.మరియు శరీరంగా 1,44,000 మందికి కలిగియున్నట్లు మనం స్పష్టంగా ఇందులో చదువుతాం.

ప్రకటన 14:1

"మరియు నేను చూడగా, ఇదిగో, ఆ గొఱ్ఱపిల్ల సీయోను పర్వతముమీద నిలువబడియుండెను. ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్లయందు లిఖింపబడియున్న నూట నలువది నాలుగు వేలమంది ఆయనతో కూడ ఉండిరి."

ఈ 1,44,000 మందే క్రీస్తు "శరీరము".

వారు తమ శిరసైయున్న ప్రభువైన యేసు క్రీస్తుతోపాటు
"నూతన ఆకాశమును మరియు అందులో నీతిని"
నివశింపజేయుదురు.(లేక)

మూడవ ప్రపంచపు క్రొత్త అదృశ్యమైన ఆత్మీయకమైన పరిపాలనను
ఏర్పరచుదురు. (2పేతురు 3:13)

అందువలన సంఘముగా 1,44,000 మంది కనుగొనబడినప్పుడు పరీక్షించబడిన తర్వాత మరియు అందరు మహిమపరచబడిన తర్వాత మాత్రమే అబ్రాహాముపు నిబంధన భాగంలో ఇది నెరవేరబడినట్టుగా ఉంటుంది!!

మరియు రెండవ "తరగతికి" చెందిన అబ్రాహాము సంతానం
గూర్చిన సంగతులేంటి?

"సముద్రపు ఇసుక రేనువులవలె....."

– వీళ్ళే అబ్రాహాము యొక్క భూలోక శారీరక సంబందమైన సంతానం.

వీళ్ళే ఇశ్రాయేలు దేశప్రజలు

– "అబ్రహాము నిబంధన" ప్రకారం ఇశ్రాయేలు దేశ ప్రజలు భూలోక సంబంధ సంతానం.

– వీళ్ళు సమస్తదేశాలకు ఆశీర్వాదంగా వుంటారు.

మరియు ఇది ఎప్పుడు జరుగుతుంది?

దీనిని మనం ఈ క్రింది వాక్యంలో చదువుకుందాం.

రోమా 11:26-29

"వారు ప్రవేశించు నప్పుడు విమోచకుడు సీయోనులోనుండి వచ్చి యాకోబులో నుండి భక్తిహీనతను తొలగించును నేను వారి పాపములను పరిహరించినప్పుడు నావలన వారికి కలుగు నిబంధన ఇదియే అని వ్రాయబడినట్టు...., దేవుడు తన కృపావరముల విషయములోను, పిలుపు విషయములోను పశ్చాత్తాప పడడు."

అవును! ఇశ్రాయేలీయుల అందరి యొక్క "మనోనేత్రాలు తెరవబడుతాయి",అందరూ "రక్షింపబడుతారు".

కానీ ఇది దేవుని సంఘం ముగించిన తర్వాత మాత్రమే జరుగుతుంది అని క్రింది వాక్యంలో చదువుకుంటాం.

రోమా 11:25

".....,మీదృష్టికి మీరే బుద్ధిమంతులమని అనుకొనకుండునట్లు ఈ మర్మము మీరు తెలిసికొన గోరు చున్నాను. అదేమనగా, అన్యజనుల ప్రవేశము సంపూర్ణ మగువరకు ఇశ్రాయేలునకు కఠిన మనస్సు కొంతమట్టుకు కలిగెను."

అవును! ఇది **"....అన్యజనుల ప్రవేశము సంపూర్ణమగువరకు"** (లేక) 1,44,000 మంది ముగించు వరకు వారి మెస్సయ యేసు ప్రభువని గుర్తించుటకు సమర్థతలేని తత్వపు "అందత్వమును" కలిగి యుందురు.

ఆత్మ సంబంధమైన "సంతానం" సంపూర్తిచేయబడిన తర్వాత భూలోక సంబంధ సంతానం యొక్క ఆశీర్వాదాలు అన్ని దేశాలు వారికి చేరడానికి సిద్ధంగా వుంటుంది. (యెషయా 2:2,3)

ఈ ఇశ్రాయేలు వారికి పూర్వం "ఘనమైనవారుగా" వుండినవారు. హెబ్రీ 11వ అధ్యాయంలో ఎవరి ఆధిపత్యం వుంటుందో ఈ క్రింది వాక్యంలో చదువబడినట్లు వుంటుంది.

యెషయా 1:26

"మొదటనుండినట్లు నీకు న్యాయాధిపతులను మరల ఇచ్చెదను ఆదిలోనుండినట్లు

నీకు ఆలోచనకర్తలను మరల నియమించెదను అప్పుడు నీతిగల పట్టణమనియు నమ్మకమైన నగరమనియు నీకు పేరు పెట్టబడును."

అవును! ఈ ఇశ్రాయేలు సంతతి "పూర్వపు ప్రముఖులు" నడిపించబడుటకు మరియు పరిపాలించుటకు మాత్రమే కాదు గాని వారిని గూర్చి ఇందులో కూడా చదువుకుంటాం.

కీర్తనలు 45:16

"నీ పితరులకు ప్రతిగా నీకు కుమారులుందురు భూమియందంతట నీవు వారిని అధికారులనుగా నియమించెదవు."

అవును! వారు సమస్త భూలోకంలో పరిపాలకులుగా వెళ్తారు.

.....భూమియందంతట

ధర్మశాస్త్ర నిబంధనను ధ్యానించడానికి ముందు ఒక సంగతి వివరించబడిన దానిని ఈ వాక్యంలో చూద్దాం.

గలతీ 4:22-28

"దాసివలన ఒకడును స్వతంత్రురాలివలన ఒకడును ఇద్దరు కుమారులు

అబ్రాహామునకు కలిగిరని వ్రాయబడియున్నది గదా? అయినను దాసివలన పుట్టినవాడు శరీరప్రకారము పుట్టెను, స్వతంత్రురాలివలన పుట్టినవాడు వాగ్దాన మునుబట్టి పుట్టెను. ఈ సంగతులు అలంకార రూపకముగా చెప్పబడియున్నవి. ఈ స్త్రీలు రెండు నిబంధనలై యున్నారు వాటిలో ఒకటి సీనాయి కొండ సంబంధమైనదై దాస్యములో ఉండుటకు పిల్లలు కనును ఇది హాగరు. ఈ హాగరు అనునది అరేబియాదేశములోఉన్న సీనాయి కొండయే. ప్రస్తుతమందున్న యెరూషలేము దాని పిల్లలతో కూడ దాస్యమందున్నది గనుక ఆ నిబంధన దానికి దీటయియున్నది. అయితే పైనున్న యెరూషలేము స్వతంత్రముగా ఉన్నది అది మనకుతల్లి. ఇందుకు కనని గొడ్రాలా సంతోషించుము, ప్రసవవేదనపడని దానా, బిగ్గరగా కేకలువేయుము ఏలయనగా పెనిమిటిగలదాని పిల్లలకంటె పెనిమిటి లేనిదాని పిల్లలు ఎక్కువమంది ఉన్నారు అని వ్రాయబడియున్నది. సహోదరులారా, మనమును ఇస్సాకువలె వాగ్దానమునుబట్టి పుట్టిన కుమారులమై యున్నాము."

ఇక్కడ అపొస్తలుడైన పౌలు అబ్రాహాము యొక్క ఇద్దరు భార్యలు ఇద్దరు కుమారులు ద్వారా రెండు నిబంధనలను గుర్తు చేస్తున్నాడు.

మొదటి భార్య – "అబ్రాహాముపు నిబంధన"

ఆమె శారా – ఆమె కొడుకు ఇస్సాకు (సంతానఫలం)

రెండవ భార్య –ధర్మశాస్త్ర నిబంధన – ఆమె హాగరు,ఆమె (సంతానఫలం)కొడుకు –ఇశ్మాయేల్

అవును! అబ్రాహాము యొక్క ఇద్దరు భార్యల సంతానఫలాలు ద్వారా ఈ రెండు నిబంధనలు చేయబడినవి.

ఈ సంగతిని బయలు పరచు చిత్రపఠమును క్రింది పేజీలో చూద్దాం.

శారా

అబ్రాహాము

హాగరు

మొదటి భార్య

రెండవ భార్య

ఆత్మ సంబంధ ఇశ్రాయేల్

శరీర సంబంధ ఇశ్రాయేల్

వాగ్దాన పుత్రుడు

గలతీ 6:16

దాసి పుత్రుడు

గలతీ 4:2

2. ద్వనిబంధన

ఈ రోజు మనం ధ్యానించబోతున్న రెండవ నిబంధన ఇదే.

ఈ నిబంధనను దేవుడు మోషేకు సీనాయి కొండ పైన 10 ఆజ్ఞలు,3600

కట్టడలతోపాటు ఇచ్చెను. వీటినే లేవీయకాండం, ద్వితీయోపదేశకాండంలో చూడగలం.

ఈ నిబంధనకు మోషే మధ్యవర్తి.

దేవుడు ఎప్పుడు ఈ నిబంధన ఇచ్చాడు.దీనిని మనం ఈ క్రింది వాక్యంలో చూద్దాం.

గలతీ3:17

"నేను చెప్పునదేమనగా నాలుగువందల ముప్పది సంవత్సరములైన తరువాత వచ్చిన ధర్మశాస్త్రము, వాగ్దానమును నిరర్థకము చేయునంతగా పూర్వమందు దేవునిచేత స్థిరపరచబడిన నిబంధనను కొట్టివేయదు. "

-ఈ ధర్మశాస్త్ర నిబంధన అబ్రాహాము నిబంధన తర్వాత మరియు అందులో వేరుపరచబడినది.

ఈ అబ్రాహాము నిబంధనే అసలైన నిబంధన మరియు ఈ ధర్మశాస్త్ర నిబంధన తర్వాత జతపరచబడినది.(430 సంవత్సరం తరువాత)

ఎవరైతే ఖచ్చితంగా దీన్ని పటిస్తారో వారికందరికి జీవం యొక్క వాగ్దానంను కలిగినదై ఈ నిబంధన ఇశ్రాయేల్ ప్రజలకు ఇవ్వబడినదిగా మనం ఈ క్రింది వాక్యంలో చదువుకుంటాం.

లేవీయకాండం 18:5

"మీరు నా కట్టడలను నా విధులను ఆచరింపవలెను. వాటిని గైకొనువాడు వాటి వలన బ్రదుకును నేను యెహోవాను"

ఇశ్రాయేలుల్లో ఎవరునూ ఈ యొక్క ధర్మశాస్త్ర నియమమును ఖచ్చితముగా పాటించనందున ఈ యొక్క జీవపు వాగ్దానమును పొందుకోవడానికి

ఎవరూ కూడా సమర్థులుగా లేరు అని ఈ క్రింది వాక్యంలో చదువుకుంటాం.

యాకోబు 2:10

"ఎవడైనను ధర్మశాస్త్ర మంతయు గైకొనియు, ఒక ఆజ్ఞవిషయములో తప్పి పోయినయెడల, ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధి యగును"



దీనినే అపొస్తలుడైన పౌలు ఈ క్రింది వాక్యంలో వ్రాశారు.

గలతీ 3:11

"ధర్మశాస్త్రముచేత ఎవడును దేవునియెదుట నీతిమంతుడని తీర్చబడడను సంగతి స్పష్టమే...."

ఇక్కడ అపొస్తలుడు చెప్పినదేమనగా ధర్మశాస్త్రం ఇశ్రాయేలీయుల చేత ఎలాగైతే పాటించబడి యుండలేదో,దేవుని దృష్టిలో (పరిపూర్ణంగా వుండలేదో) వివరిస్తున్నాడు. ధర్మశాస్త్రం వలన ఎవరూ నీతి మంతులుగా తీర్చబడరు.

అందు నిమిత్తం పౌలు కృప గురించి మాట్లాడుతూ,ధర్మశాస్త్రం నిబంధన క్రింద ఉండని వారికి అనగా ఆత్మీయ సంబంధమైన ఇశ్రాయేలీయులకు కృప విశ్వాసం ద్వారా "అబ్రాహాముపు నిబంధనలోనికి" వస్తుందని వ్రాస్తున్నాడు.
(కృప ద్వారా రక్షణ).

ఈ విషయం పరిశీలించగా ఒక ముఖ్యమైన ప్రశ్న మన మనసులో మొదలవుతుంది.
దీనిని మనం ఈ క్రింది వాక్యంలో చదువుకుంటాం.

గలతీ 3:19

"ఆలాగైతే ధర్మశాస్త్ర మెందుకు? ఎవనికి ఆ వాగ్దానము చేయబడెనో ఆ సంతానము వచ్చువరకు అది అతి క్రమములనుబట్టి దానికి తరువాత ఇయ్యబడెను అది మధ్యవర్తిచేత దేవదూతల ద్వారా నియమింపబడెను."

అయితే ఈ ధర్మశాస్త్రం యొక్క ఉద్దేశం ఏంటి?....

దానికి సమాదానం రెండు భాగాలు

1. .....ఎవరికి ఆ వాగ్దానం చేయబడిందో ఆ సంతానం వచ్చువరకు

(క్రీస్తు వచ్చు వరకు)

ఈ 3600 ఆజ్ఞలు ఇశ్రాయేలీయులలో అతివేగంగా అధికమౌతున్న పాపములకు అసమ్మతిని తెలియజేయుటకు మరియు వాటిని గ్రహించుటకు ఈ ఆజ్ఞలు దోహదపడుతుంది.

– "చేయకూడనివన్నియు..." ఒక మోతాదులో "పాపపు" స్థితిని తగ్గించుటకు సహాయం చేస్తున్నది.

2. ఈ ధర్మశాస్త్రము ఆత్మీయకమైనటువంటి ఇశ్రాయేలీయులకి ఛాయగా (ప్రతిరూపంగా)కల్పించబడినది.

అని మనం ఈ క్రింది వాక్యంలో చదువుకుంటాం.

హెబ్రీ 10:1

"ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయగలదియే గాని ఆ వస్తువుల నిజస్వరూపము గలదికాదు..."

అవును! ఈ ధర్మశాస్త్రం ఆత్మీయకమైన ఇశ్రాయేలీయులకు అనగా సంఘమునకు గొప్ప సత్యములను బోధించు ఛాయలుగా మరియు ప్రతిరూపములుగా నిండియున్నది.కొన్ని ఉదాహరణలు మాత్రం మనం చూద్దాం.

పస్కా నియమం అనగా నిర్గమ 12వ అధ్యాయమందు ఇశ్రాయేలీయులు మొదటి అజ్ఞగా పొందుకోబడినది.

ఈ "పస్కా" మరియు దీని యొక్క నియమములు చాలా ప్రత్యేక పాఠములు క్రైస్తవులకి కలిగి యున్నది. ఎందుకనగా ఈ యొక్క "పస్కాగొర్రె" ఒక ప్రతీకగా వున్నదని అపొస్తలుడైన పౌలు ఇందులో మనకు బోధిస్తున్నాడు.

1కొరింథీ 5:7

"మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్తముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడి. ఇంతే కాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను"

అవును! ఆ "పస్కా గొర్రె" మన ప్రభువైన యేసుక్రీస్తుని తెలియజేస్తున్నది.

సునాద సంవత్సరం లేక జూబ్లీ – ఇదే విమోచనమునకు ఒక ప్రతిరూపం మరియు

".....అన్నిటికి కుదురుబాటు కాలము వచ్చునని....."(అపొస్త 3:21)

భూమి మీద వున్న దేవుని 1000యేండ్లు పరిపాలనా కాలం.

ఈ ధర్మశాస్త్ర నిబందన ఇశ్రాయేలీయులకు జీవం ఇవ్వటంలో విఫలం అయ్యింది.కానీ ఇది కొందరిని క్రీస్తునొద్దకు నడిపించడానికి సహాయపడింది.

దీనిని మనం ఈ క్రింది వాక్యంలో చదువుకుందాం.

గలతీ3:24

"కాబట్టి మనము విశ్వాసమూలమున నీతి మంతులమని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను."

అవును!కొందరు యూదులు రక్షకుడు యొక్క అవసరం గ్రహించారు.గ్రహించి క్రీస్తుని కనుగొని,ఆయన వైపుకు మరలి కనుగొన్నారు.

కానీ మిగిలిన ఇశ్రాయేలీయులకు ఏమయ్యింది?దీనిని మనం ఈ క్రింది వాక్యంలో చూద్దాం.

యెషయా45:17

"యెహోవా వలన ఇశ్రాయేలు నిత్యమైన రక్షణ పొంది యున్నది మీరు ఎన్నటెన్నటికి సిగ్గుపడకయు....."

– హో! ఎంత గొప్ప "ఆశీర్వాదం"

– కాని ఇది ఎలా వుంటుంది.

దీనిని అర్థం చేసుకోవాలంటే తప్పనిసరిగా దేవుని మూడవ నిబంధనను ధ్యానించాలి.

3. వ నిబంధన

ఈ "కొత్త నిబంధన" ఒక "మర్మము" మరియు ఇది "కొంత వరకు అందరికి తెలుసు".కాని కొందరు క్రైస్తవులు తప్పుగా అర్థం చేసుకొన్నారు.

– అనగా సంఘం అనేది క్రొత్తనిబంధన క్రింద వుంది అని అనుకొనుచున్నారు. కాని ఇది నిజం కాదు.

దీనిని మనం ఈ క్రింది వాక్యంలో స్పష్టంగా చదువుకుందాం.

యిర్మీయా 31:31-34

"ఇదిగో నేను ఇశ్రాయేలువారితోను యూదావారి తోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి ఇదే యెహోవా వాక్కు. అది ఐగుప్తులోనుండి వారిని రప్పించుటకై నేను వారిని చెయ్యి పట్టుకొనిన దినమున, వారి పితరులతో నేను చేసిన నిబంధనవంటిది కాదు నేను వారి పెనిమిటినైనను వారు ఆ నిబంధనను భంగము చేసికొనిరి యిదే యెహోవా వాక్కు. ఈ దినములైన తరువాత నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను చేయబోవు నిబంధన యిదే, వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయముమీద దాని వ్రాసెదను యెహోవా వాక్కు ఇదే. నేను వారికి దేవుడనై యుందును వారు నాకు జనులగుదురు వారు మరి ఎన్న డునుయెహోవానుగూర్చి బోధనొందుదము అని తమ పొరుగువారికిగాని తమ సహోదరులకుగాని ఉపదేశము చేయరు నేను వారి దోషములను క్షమించి వారి పాప ములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను గనుక అల్పు లేమి ఘనులేమి అందరును నన్నెరుగుదురు ఇదేయెహోవా వాక్కు."

ఈ క్రొత్త నిబంధన ఇశ్రాయేలు దేశ ప్రజలకు 12 గోత్రాలవారికి చేయబడింది అని స్పష్టంగా వాక్యంలో వుంది.

దేవుడు ఎవరినైతే నా స్నేహితుడైన అబ్రాహాము అని పిలుస్తున్నాడో ఆ

అబ్రాహాముకు చేసిన ప్రమాణాలు ఎప్పటికీ మర్చిపోలేదు.

యెషయా41:8

"నా స్నేహితుడైన అబ్రాహాము సంతానమా...."

పై వచనాన్నే మనం ఈ క్రింది వాక్యంలో కూడా చదువుకుందాం.

యాకోబు 2:23

"....దేవుని స్నేహితుడని అతనికి పేరు కలిగెను"



– దేవుని ప్రమాణం ప్రకారం ఆయన ఇశ్రాయేలీయులందరిని తప్పకుండా రక్షిస్తాడు.

కానీ దేవుడు దీనిని ఎలా చేస్తాడు?

ఏదైతే వారిని వారి పాపాల నుంచి క్షమిస్తుందో,దేవునితో సమాదానపరస్తుందోఅట్టి క్రొత్త నిబంధనని ఏర్పాటు చేసి ఆ నిబంధన ద్వారా రక్షిస్తాడు.

– ఇవన్నియు మూడవ ప్రపంచంలో దేవుని యొక్క రాజ్యంలో జరుగుతుంది.

– అన్ని దేశాలు వారుఎప్పుడైతే ఇశ్రాయేలు దగ్గరికి వచ్చి వారి ఆశ్రయం పొందుతారో అప్పుడు జరుగుతుంది.

– దీనిని మనం ఈ క్రింది వాక్యంలో చదువుతాం.

జెకర్యా 8:20:23

"సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా జనములును అనేక పట్టణముల నివాసులును ఇంకను వత్తురు. ఒక పట్టణపువారు మరియొక పట్టణపువారి యొద్దకు వచ్చి ఆలస్యముచేయక యెహోవాను శాంతిపరచుటకును, సైన్యములకు

అధిపతియగు యెహోవాను వెదకుటకును మనము పోదము రండి అని చెప్పగా వారు మేమును వత్తుమందురు. అనేక జనము లును బలముగల జనులును యెరూషలేములో సైన్యములకు అధిపతియగు యెహోవాను వెదకుటకును, యెహోవాను శాంతిపరచుటకును వత్తురు. సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా ఆ దినములలో ఆయా భాషలు మాటలాడు అన్యజనులలో పదేసిమంది యొక యూదుని చెంగుపట్టుకొని దేవుడు మీకు తోడుగా ఉన్నాడను సంగతి మాకు వినబడినది గనుక మేము మీతో కూడ వత్తుమని చెప్పుదురు."

అవును! ప్రపంచంలో గల సర్వదేశాలు వాటంతట అవే నేర్చుకోవడానికి
"క్రొత్తనిబంధన క్రిందకు" వస్తాయి.
దీనిని మనం ఈ క్రింది వాక్యంలో చదువుకుంటాం.

యెషయా 2:3

"ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము యెరూషలేములోనుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును. జనములు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వత మునకు మనము వెళ్లుదము రండి ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు."

– ఇక్కడ మనం గమనించాల్సిన మాటలు

"అతను అతని మార్గాలు బోధించును,మనము అతని మార్గాలలో నడుచుదము"

"అతని మార్గాలు" అంటే ఏమిటి?

అవే "క్రొత్త నిబంధన" యొక్క శరతులు,నియమాలు ప్రతీదేశం,ప్రతీ జనం క్రమక్రమముగా "ఇశ్రాయేలీయులకు" లోబడుతూ, "అబ్రాహాము సంతానముగా" అనగా "సముద్ర ఇసుక రేనువులో" బాగంగా మారుతారు.

ధర్మశాస్త్ర నిబంధనకు వున్నట్లుగానే క్రొత్తనిబంధనకు మధ్యవర్తి వున్నాడని ఈ క్రింది వాక్యంలో చదువుకుంటాం.

మలాకీ 3:1

".....మీరు వెదకుచున్న ప్రభువు, అనగా మీరు కోరు నిబంధన దూత, తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును.... ఆయన వచ్చుచున్నాడని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చు చున్నాడు."

అవును! ప్రభువైన యేసు తన శరీరంగా వున్నటువంటి సంఘంతో పాటు మధ్యవర్తిగా వున్నాడు.(యూదా14)

అయితే ఈ క్రొత్త నిబంధన ప్రజలకు ఏమి హామీ ఇస్తుంది.
దీనికి జవాబులు క్రింది వాక్యంలో చదువుతాం.

హెబ్రీ 10:16,17

"ఏలాగనగా ఆ దినములైన తరువాత నేను వారితో చేయబోవు నిబంధన ఇదేనా ధర్మవిధులను వారి హృదయము నందుంచి వారి మనస్సుమీద వాటిని వ్రాయుదును అని చెప్పిన తరువాత వారి పాపములను వారి అక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకముచేసికొనను అని ప్రభువు చెప్పుచున్నాడు."

ఇక్కడ దేవుడు ఇశ్రాయేలీయులతో చేసిన క్రొత్త నిబంధన ఏమి చెప్తుందంటే వారి / 'వారుగా' సూచిస్తుంది.

"ఈ దినములైన తర్వాత....." దీని కర్థమేంటి?

– ఇది యేసు ప్రభువు చెప్పిన వాక్యాలు

“.....మీ ఇల్లు మీకు విడువబడును.” (మత్తయి23:38)

అని చెప్పబడిన ప్రకారం ఇశ్రాయేలీయులు దేవుని కాపుదల నుండి విడువబడిన సువార్తయుగం యొక్క కాల వ్యవధులను సూచిస్తున్నది.

– దీనిని దేవుడు “రెట్టింపు కాలవ్యవధి” అని పిలుస్తున్నట్లు క్రింది వాక్యంలో చదువుకుంటాం.

యిర్మీయా 16:18

“వారు తమ హేయదేవతల కళేబరములచేత నా దేశమును అపవిత్ర పరచియున్నారు, తమ హేయక్రియలతో నా స్వాస్థ్యమును నింపియున్నారు గనుక నేను మొదట వారి దోషమును బట్టియు వారి పాపమును బట్టియు రెండంత లుగా...”

ఆ కాలంలో ఇశ్రాయేలీయులు దేవుని ఈ తీర్పుల ద్వారా ఎదుర్కొనబోవు అనుభవించిన బాధలు, హింసలును ఉపమాన రీతిగా సూచిస్తూ ధనవంతుడు మరియు బీద లాజరు ఉపమానంలో ధనవంతుడు “అగ్ని గుండం” మధ్యలో అనుభవిస్తున్న బాధను సూచిస్తుంది.(లూకా 16:23)

– ఈ క్రొత్త నిబంధన ఏం చెప్తుందో ఇప్పుడు మనం అర్థం చేసుకుందాం.

హెబ్రీ 10:16 – "ఆ దినములైన తర్వాత....."

యిర్మీయా 31:33 – NIV గ్రంథం ప్రకారం యిర్మియా 31:33 వాక్యంలో "వారి ఆలోచనలో" అని చదవడానికి చాలా ఆసక్తిగా వుంది

KJV గ్రంథంలో కూడా యిర్మీయా 31:33 ప్రకారం చదువగా

"వారి మనస్సులో నా ధర్మవిధి వుంచెదను"

పై వచనంలో నా "అంతరంగము" అనేది హెబ్రీపదం కెరాబ్ ("qerab") నుంచి వచ్చింది.దాని కర్థం "కేంద్రమధ్య భాగం" లేదా "మనస్సు"

(strong హెబ్రీ # 7130)

– ఇది హృదయం కానేరదు ఎందుకంటే తరువాత వచనంలో ఇది వస్తుంది.ఇది లాబ్ ("**lab**") అనే మరియొక హెబ్రీపదం నుంచి వస్తుంది.

(Hebrew Strong's # 3820)

అందువలన ఈ వాక్యం ఆంగ్ల **NIV** లో పాత నిబంధన గ్రంథం నుంచి సరిగ్గా తర్జుమా చేయబడినది.

యిర్మీయా 31:33 –"....వారి మనస్సులో (ఆలోచనలో) నా ధర్మ విధి వుంచెదను,వారి హృదయము మీద దాని వ్రాసెదను".

- దీనికి అర్థం ఏమిటి?

– ఆయన వాక్యంలో హబక్కూకు 2:14 లో వ్రాయబడినట్లుగా అందరూ దేవుని ధర్మశాస్త్రంను, ఆజ్ఞను అర్థం చేసుకునే జ్ఞానం లేదా మనస్సు పొందుతారు.

హబక్కూకు 2:14

".....సముద్రము జలములతో నిండియున్నట్టు భూమి యెహోవా మాహాత్మ్యమును గూర్చిన జ్ఞానముతో నిండియుండును."

– ప్రభువు "తన ఆత్మను సమస్త ప్రజలమీదకు కుమ్మరించును" అన్న కాలంలో అప్పుడు ఇది సంతరించుకుంటుంది.

– అవును అందరూ దేవుని కట్టడలు(ధర్మశాస్త్రంను) పూర్తిగా అర్థం చేసుకుంటారు మరియు అవగాహన పొందుకుంటారు.

".....హృదయముల మీద వ్రాస్తాను."

– ఇది దేవుని వుద్దేశ్యానికి,ఆయన చిత్తమునకు సూచనగా వుంది.

– "దుష్టునికి అధికారమును" లేదా అనుమతిని సమస్థ ప్రపంచంలో ఇశ్రాయేల్ దేశంతో సహా ఇవ్వబడినది.

ఎందుకనగా దుష్టుని యొక్క ప్రతిఫలంలో మరియు విస్తారమైనటువంటి విరుద్ధంలో అనుభవాల ద్వారా దేవుని విధేయతకు మరియు అవిధేయతకు మధ్య దేవుడు వారిని వ్యక్తపరుస్తాడు మరియు గుర్తిస్తాడు.

మరియు ప్రపంచ సమస్త ప్రజల్లో ఇశ్రాయేలుల్లోనూ దరిదాపు అందరూ స్వచ్ఛందంగా మరియు హృదయపూర్వకంగా దేవుని యొక్క మార్గాలను అన్వేషిస్తారు అని వివరించబడినది.మనం దీనిని ఈ క్రింది వాక్యంలో చదువుతాం.

కీర్తనలు 119:127,128

"నీ కట్టడలను గైకొనుటకు నా హృదయమును నేను లోపరచుకొనియున్నాను ఇది తుదవరకు నిలుచు నిత్యనిర్ణయము."

అవును!మరియు చాలా మంది ప్రజలు విచారమును వ్యక్తపరుస్తారు.

ఈ వాక్యాన్నే ఈ క్రింది వాక్యంలో చదువుతాం.

కీర్తనలు119:136

"జనులు నీ ధర్మశాస్త్రము ననుసరింపకపోయినందుకు నా కన్నీరు ఏరులై పారుచున్నది."

అవును! మరల పై వచనాన్నే ఈ క్రింది వాక్యంలో చదువుతాం.

కీర్తనలు119:5

"ఆహా నీ కట్టడలను గైకొనునట్లు నా ప్రవర్తన స్థిరపడి యుండిన నెంత మేలు."

– మునుపు మోషే యొక్క మధ్యవర్తిత్వం ద్వారా ఇవ్వబడిన ధర్మశాస్త్ర నిబంధన వలె ఇది అపజయం కాకుండా ఈ "క్రొత్త నిబంధన" గొప్ప విజయం సాధిస్తుంది !

– ఈ యొక్క "క్రొత్త నిబంధన" అబ్రాహాము యొక్క మరియొక్క భార్యలకు ప్రతిరూపంగా వున్నది.

–కొందరికే ఆమె గురించి తెలుసు.

అబ్రాహాముకు శారా తర్వాత మరియొక్క భార్య వుందా?

దీనికి సమాదానం ఈ క్రింది వాక్యంలో చూడగలం.

ఆదికాండం25:1

"అబ్రాహాము మరల ఒక స్త్రీని వివాహము చేసికొనెను, ఆమె పేరు కెతూరా."

– అవును! మూడవ భార్యపేరు కెతూరా..... ఈమె ఈ క్రొత్త నిబంధనను సూచిస్తుంది.

– ఆమెకు ఎంతమంది పిల్లలు.

ఆదికాండం 25:2

"ఆమె అతనికి జిమ్రాను, యొక్షాను, మెదాను, మిద్యాను, ఇష్బాకు, షూవహు అనువారిని కనెను."

–ఆరుగురు కుమారులు

ఇది మొత్తం ప్రపంచ ప్రజలు యొక్కనూతన నిబంధన ఫలాన్ని సూచిస్తుంది.

ఈ "ఆరు" అనే సంఖ్య సమస్త లోక ప్రజల యొక్క తమ పాప మరణము మరియు అసంపూర్ణమైన ప్రస్తుత పరిస్థితిని సూచిస్తున్నది.

(దీనినే నిర్గమ 12:37 ప్రకారం మోషే ఇశ్రాయేలీయులకు ఐగుప్తు నుంచి బయటికి తీసుకొని వచ్చినప్పుడు గల సంఖ్యను పోల్చి చూడవచ్చు. 6000 – నిర్గమ 12:37)

ఈ "ఆరు" అనే సంఖ్య ప్రపంచంలో గల ఆరు ఖండాలను,అందులో నివసిస్తున్న ప్రజలను తెలియజేస్తుంది.

(న్యూజిలాండ్ మరియు ఇతర ద్వీపాలతోపాటూ)

ఇదే అద్భుతమైన దేవుని నిబంధనల పాఠములు.

....ఆమెన్....

For more Subjects contact: MESSENGERS OF CHRIST E-mail: thekingdom1_6@yahoo.com

NOT FOR SALE

For Private Circulation Only